# మన ప్రజా ప్రతినిధి

ప్రశ్నించడం కోసం...?

RNI NO. TELTEL/2023/90455

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి


తెలుగు దినపత్రిక

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 3 సంచిక :308 మంగళవారం సెప్టెంబర్12026, పేజీలు - 4 వేల : 2/-

epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH


# కదిలే బస్సులో.... బాలికపై సామూహిక అత్యాచారం



- దేశ రాజధానిని కుదిపేసిన దారుణ ఘటన
- 16 ఏళ్ల విద్యార్థినిపై డ్రైవర్, కండక్టర్ అఘాయిత్యం
- 45 నిమిషాల పాటు బస్సులోనే నరకయాతన
- నిందితుల అరెస్ట్.. రిమాండ్‌కు తరలింపు







న్యూఢిల్లీ, ఆగస్టు 31 (మనప్రజాప్రతినిధి): దేశ రాజధాని ఢిల్లీలో మహిళల భద్రతపై మరోసారి తీవ్ర ఆందోళన వ్యక్తం చేసే ఘటన వెలుగుచూసింది. 16 ఏళ్ల విద్యార్థినిపై కదులుతున్న ప్రైవేట్ స్లీపర్ బస్సులో డ్రైవర్, కండక్టర్ సామూహిక అత్యాచారానికి పాల్పడిన ఘటన దేశవ్యాప్తంగా సంచలనం రేపుతోంది. ఆగస్టు 4న జరిగిన ఈ దారుణం ఆలస్యంగా వెలుగులోకి రావడంతో ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది. బాధితురాలు ఉత్తరప్రదేశ్‌లోని మైన్‌పురి జిల్లాకు చెందినదిగా పోలీసులు తెలిపారు. కుటుంబ సభ్యులతో గొడవ పడిన అనంతరం బాలిక నోయిడాలోని బంధువుల ఇంటికి వెళ్లేందుకు ఇంటి నుంచి బయల్దేరింది. ఈ క్రమంలో గ్రేటర్ నోయిడాలోని పరిచౌక్ వద్ద ఢిల్లీ వైపు వెళ్తున్న ప్రైవేట్ స్లీపర్ బస్సును ఎక్కింది. బస్సులో ప్రయాణికులు ఎవరూ లేకపోవడంతో పరిస్థితిని ఆసరాగా చేసుకున్న డ్రైవర్ కుల్దీప్, కండక్టర్ సందీప్ ఆమెపై దారుణానికి ఒడిగట్టినట్లు దర్యాప్తులో వెల్లడైంది. పరిచౌక్ నుంచి ఢిల్లీలోని కశ్మీరీ గేట్ వరకు సుమారు 45 నిమిషాల పాటు బస్సును రోడ్డుపై తిప్పుతూ నిందితులు బాలికపై లైంగిక దాడికి పాల్పడినట్లు పోలీసులు పేర్కొన్నారు. అనంతరం బాధితురాలిని కశ్మీరీ గేట్ బస్ స్టాండ్ వద్ద దింపి అక్కడి నుంచి పరారయ్యారు. ఈ ఘటనతో తీవ్ర మానసిక వేదనకు గురైన బాలిక అనంతరం తన కుటుంబ సభ్యులను సంప్రదించి జరిగిన విషయాన్ని వివరించింది. బాధితురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో పోలీసులు వెంటనే కేసు నమోదు చేశారు. ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపి బస్సు మార్గం, సీసీ కెమెరా దృశ్యాలు, ఇతర సాంకేతిక ఆధారాలను పరిశీలించారు. దర్యాప్తులో నిందితుల వివరాలు గుర్తించి వారిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం కోర్టులో హాజరుపరచగా న్యాయస్థానం రిమాండ్ విధించింది. ఈ ఘటనపై మహిళా సంఘాలు, బాలల హక్కుల సంస్థలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ప్రజా రవాణా వ్యవస్థల్లో భద్రతా లోపాలపై ప్రశ్నలు లేవనెత్తుతూ నిందితులకు కఠిన శిక్ష విధించాలని డిమాండ్ చేస్తున్నాయి. ముఖ్యంగా మైనర్ బాలికపై జరిగిన ఈ దారుణం సమాజాన్ని కలచివేస్తోందని పేర్కొంటున్నాయి. ఢిల్లీలో నిర్భయ ఘటన తర్వాత మహిళల భద్రత కోసం అనేక చర్యలు చేపట్టినప్పటికీ ఇలాంటి ఘటనలు పునరావృతం కావడం ఆందోళనకరమని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. కేసును అత్యంత ప్రాధాన్యంతో విచారిస్తున్నామని, బాధితురాలికి పూర్తి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. నిందితులపై కఠిన చట్టాల కింద కేసులు నమోదు చేసి దర్యాప్తును కొనసాగిస్తున్నారు.

## జనగణనకు ముందు కులాలకు యూనిక్ కోడ్‌లు కేటాయించాలి



- వి. శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో వినతి
- జనగణన ప్రక్రియ నిలిపివేయాలని విజ్ఞప్తి
- ఖచ్చితమైన కుల గణాంకాల కోసం డిమాండ్

2

## వెయ్యి రోజుల ప్రజాపాలన... తెలంగాణ ప్రగతికి కొత్త అధ్యాయం



- రేవంత్ రెడ్డి నాయకత్వంలో మైలురాయి
- రైతులు, మహిళలు, యువతకు పెద్దపీట
- సామాజిక న్యాయానికి చారిత్రాత్మక నిర్ణయాలు
- ప్రపంచస్థాయి తెలంగాణ లక్ష్యంగా ముందడుగు

2

## ఆలంపూర్ అభివృద్ధికి కేంద్రం ప్రాధాన్యత



- శక్తిపీఠం అభివృద్ధికి భారీ నిధులు
- రైల్వే స్టేషన్ పనులు 95 శాతం పూర్తి
- పెండింగ్ మౌలిక వసతుల పనులు వేగవంతం చేయాలి
- భక్తులకు మెరుగైన సౌకర్యాలే లక్ష్యం
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

ఆలంపూర్, ఆగస్టు 31 (మనప్రజాప్రతినిధి): జోగులాంబ అమ్మవారి శక్తిపీఠం అభివృద్ధితో పాటు ఆలంపూర్ ప్రాంత సమగ్రాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని కేంద్ర బొగ్గు, గనుల శాఖల మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. అమృత్ భారత్ పథకం కింద రూ.6.07 కోట్ల వ్యయంతో అభివృద్ధి చేస్తున్న జోగులాంబ రైల్వే స్టేషన్‌ను సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాల్లో ఏర్పాటు చేసిన సమాచార బోర్డులను తిలకించి, 'ఒక స్టేషన్ ఒక ఉత్పత్తి' స్టాల్‌ను సందర్శించారు. అనంతరం టికెట్ కౌంటర్ వద్ద ప్రయాణికులతో 2

## వెలిగొండలో ప్రవహించిన కృష్ణమ్మ జలాలు

- మూడు దశాబ్దాల కలకు సాకారం
- సీఎం చంద్రబాబు జలహారతి ప్రత్యేక ఆకర్షణ
- లక్షల ఎకరాలకు సాగునీటి వరం
- రైతుల ఆనందానికి అవధుల్లేవు



దోర్నాల, ఆగస్టు 31 (మనప్రజాప్రతినిధి): ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల ప్రజలు మూడు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న వెలిగొండ ప్రాజెక్టు కల సోమవారం సాకారమైంది. పశ్చిమ ప్రకాశం కరవు ప్రాంతాలకు జీవనాడిగా భావిస్తున్న పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు తొలి దశను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లాంఛనంగా ప్రారంభించారు. దోర్నాల మండలం గంటవానిపల్లె వద్ద ప్రాజెక్టు సొరంగాల నుంచి ఉరకలెత్తుతూ వచ్చిన కృష్ణా జలాలకు ఆయన జలహారతి ఇచ్చి స్వాగతం పలికారు. ఈ చారిత్రక ఘట్టంతో రైతులు, ప్రజల ఆనందానికి అవధుల్లేకుండా పోయింది. గంటవానిపల్లె ఫీడర్ కెనాల్ వద్దకు చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వయంగా నీళ్లలోకి దిగి కృష్ణమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పసుపు, కుంకుమ, చీర సమర్పించి భక్తిశ్రద్ధలతో హారతి ఇచ్చారు. అంతకుముందు జలహారతి ప్రదేశానికి చేరుకున్న ముఖ్యమంత్రికి గిరిజన మహిళలు సంప్రదాయ నృత్యాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం పండితులు శ్రీశైలం మల్లికార్జున స్వామి చిత్రపటాన్ని అందించి 2

## భారత్‌ఇరాన్ స్నేహబంధం మరింత బలోపేతం

- బిష్కెక్‌లో మోదీపెజెష్కియన్ భేటీ
- వాణిజ్య సంబంధాల విస్తరణపై చర్చ
- ప్రాంతీయ పరిస్థితులపై అభిప్రాయాల మార్పిడి
- శాశ్వత శాంతికి భారత్ మద్దతు



బిష్కెక్, ఆగస్టు 31 (మనప్రజాప్రతినిధి): భారత ప్రధాని నరేంద్ర మోదీ కిర్గిజ్‌స్తాన్ రాజధాని బిష్కెక్‌లో ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియన్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా భారత్‌ఇరాన్ మధ్య దశాబ్దాలుగా కొనసాగుతున్న స్నేహపూర్వక సంబంధాలను మరింత బలోపేతం చేయాలనే తమ నిబద్ధతను ప్రధాని పునరుద్ఘాటించారు. ఇరు దేశాల మధ్య వివిధ రంగాల్లో సహకారాన్ని విస్తరించేందుకు పరస్పరం కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. భారత్, ఇరాన్ మధ్య వాణిజ్య సంబంధాలను మరింత విస్తరించడంతో పాటు వాణిజ్య రంగంలో కొత్త అవకాశాలను అన్వేషించాలని ఇరువురు నేతలు అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో వాణిజ్య భాగస్వామ్యాన్ని మరింత వైవిధ్యభరితంగా మార్చేందుకు చర్యలు తీసుకోవాలని చర్చించారు. ఇంధనం, మౌలిక వసతులు, పరిశ్రమలు, పెట్టుబడులు వంటి రంగాల్లో 2

# జనగణనకు ముందు కులాలకు యూనిక్ కోడ్‌లు కేటాయించాలి

మెదటి పేజీ తరువాయి




న్యూఢిల్లీ, ఆగస్టు 31 (మనప్రజాప్రతినిధి): దేశంలో ప్రస్తుతం కొనసాగుతున్న జనగణన ప్రక్రియను తాత్కాలికంగా నిలిపివేసి, దేశంలోని ప్రతి కులానికి ప్రత్యేక యూనిక్ కోడ్ కేటాయించిన తర్వాత మాత్రమే జనగణనను కొనసాగించాలని కోరుతూ మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్, మాజీ ఐఏఎస్ అధికారి మరియు బీసీ ఇంటలెక్చుల్స్ ఫోరం చైర్మన్ చిరంజీవులు, బీసీ పొలిటికల్ ఫ్రంట్ అధ్యక్షుడు బాలగోని బాలరాజ్ గౌడ్, ఆల్ ఇండియా ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కిరణ్ కుమార్ కలిసి న్యూఢిల్లీలోని రిజిస్ట్రార్ జనరల్ అండ్ సెన్సస్ కమిషనర్ ఆఫ్ ఇండియా కార్యాలయంలో అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కులాల వారీగా ఖచ్చితమైన గణాంకాలు నమోదు కావాలంటే ముందుగా ప్రతి కులానికి ప్రత్యేక గుర్తింపు సంఖ్య లేదా యూనిక్ కోడ్‌ను కేటాయించడం అవసరమని తెలిపారు. ఒకే కులానికి ప్రాంతాల వారీగా వేర్వేరు పేర్లు ఉండటం వల్ల గణాంకాల్లో వ్యత్యాసాలు వచ్చే అవకాశం ఉందని, యూనిక్ కోడ్ విధానం ద్వారా అలాంటి సమస్యలను నివారించవచ్చని పేర్కొన్నారు. దేశంలోని అన్ని కులాలకు ఒకే విధమైన గుర్తింపు వ్యవస్థను అమలు చేస్తే జనగణన ప్రక్రియ మరింత పారదర్శకంగా, శాస్త్రీయంగా సాగుతుందని వారు అభిప్రాయపడ్డారు. కులాల గుర్తింపు విషయంలో ఎలాంటి సందిగ్ధత లేకుండా సమాచారం సేకరించడానికి ఈ విధానం ఉపయోగపడుతుందని వివరించారు. సామాజిక, విద్యా, ఆర్థిక పరమైన విధానాల రూపకల్పనకు కులాల వారీ ఖచ్చితమైన గణాంకాలు ఎంతో అవసరమని ప్రతినిధులు తెలిపారు. బీసీ, ఎస్సీ, ఎస్టీతో పాటు ఇతర వర్గాలకు సంబంధించిన సమాచార సేకరణలో స్పష్టత రావాలంటే యూనిక్ కోడ్ విధానం అమలు చేయాలని కోరారు. భవిష్యత్తులో సంక్షేమ పథకాల అమలు, రిజర్వేషన్ల రూపకల్పన, సామాజిక న్యాయానికి సంబంధించిన నిర్ణయాల్లో సరైన గణాంకాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. అందుకే ముందుగా కులాల కోడింగ్ ప్రక్రియను పూర్తి చేసి అనంతరం జనగణన నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. దేశవ్యాప్తంగా నిర్వహించే జనగణనలో ప్రతి కులానికి ప్రత్యేక యూనిక్ కోడ్ కేటాయించడం ద్వారా సమగ్ర, ఖచ్చితమైన సమాచారం లభిస్తుందని, ఇది విధాన నిర్ణయాలకు ఎంతో దోహదపడుతుందని ప్రతినిధులు తెలిపారు. తమ వినతిని కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

# వెయ్యి రోజుల ప్రజాపాలన... తెలంగాణ ప్రగతికి కొత్త అధ్యాయం

మెదటి పేజీ తరువాయి



హైదరాబాద్, ఆగస్టు 31 (మనప్రజాప్రతినిధి): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన మైలురాయిని చేరుకుంది. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయం, పారదర్శక పాలనకు పెద్దపీట వేస్తూ ప్రభుత్వం రాష్ట్ర పురోగతికి కొత్త దిశానిర్దేశం చేసిందని అధికార వర్గాలు పేర్కొన్నాయి. రైతులు, మహిళలు, యువత, కార్మికులు, బలహీన వర్గాలను కేంద్రబిందువుగా చేసుకుని అమలు చేసిన కార్యక్రమాలు రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాయని వెల్లడించాయి. సంక్షేమ పథకాలతో పాటు భారీ పెట్టుబడులు, మౌలిక వసతుల కల్పన, సాంకేతిక రంగ విస్తరణ ద్వారా తెలంగాణను దేశంలో అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని పేర్కొన్నాయి.రేవంత్ రెడ్డి నాయకత్వంలో మైలురాయిప్రభుత్వం చేపట్టిన ఆర్థిక సంస్కరణలు, అభివృద్ధి కార్యక్రమాల ఫలితంగా తెలంగాణ తలసరి ఆదాయం 202526 నాటికి రూ.4,18,931కు చేరిందని ప్రభుత్వం వెల్లడించింది. ఇది దేశ సగటు కంటే దాదాపు 91 శాతం అధికమని తెలిపింది. పెట్టుబడులు, పరిశ్రమలు, ఉపాధి అవకాశాల పెరుగుదలతో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ మరింత బలపడిందని పేర్కొంది. ప్రజల భాగస్వామ్యంతో సాధించిన ఈ అభివృద్ధి తెలంగాణను దేశంలోనే వేగంగా ఎదుగుతున్న రాష్ట్రాల్లో ఒకటిగా నిలబెట్టిందని వివరించింది. పెట్టుబడిదారులకు అనుకూల విధానాలు, పారిశ్రామికాభివృద్ధి, సమాచార సాంకేతిక రంగ విస్తరణ రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి ప్రధాన కారణాలుగా నిలిచాయని వెల్లడించింది.రైతులు, మహిళలు, యువతకు పెద్దపీటవ్యవసాయ రంగానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇచ్చిందని పేర్కొంది. రూ.2 లక్షల వరకు పంట రుణమాఫీ చేసి 25 లక్షలకుపైగా రైతు కుటుంబాలకు ఉపశమనం కల్పించినట్లు తెలిపింది. రైతు భరోసా కింద రూ.36 వేల కోట్లకు పైగా పెట్టుబడి సాయం అందించడంతో పాటు సన్నవడ్లకు బోనస్, ఉచిత విద్యుత్, రైతు బీమా వంటి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసినట్లు వెల్లడించింది. మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్ వంటి పథకాలు అమలు చేశామని తెలిపింది. యువతకు 72 వేలకుపైగా ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించడంతో పాటు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ద్వారా నైపుణ్యాభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చినట్లు పేర్కొంది.సామాజిక న్యాయానికి చారిత్రాత్మక నిర్ణయాలుసామాజిక న్యాయం దిశగా ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుందని పేర్కొంది. రాష్ట్రవ్యాప్తంగా కులగణన నిర్వహించి సామాజిక, ఆర్థిక, విద్యా పరిస్థితులపై సమగ్ర సమాచారం సేకరించినట్లు తెలిపింది. ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన తొలి రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనకు శాసనసభ ఆమోదం తెలిపిందని వెల్లడించింది. కొత్త రేషన్ కార్డుల జారీ, సామాజిక భద్రతా పింఛన్ల విస్తరణ, ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు ద్వారా పేదల జీవన ప్రమాణాల మెరుగుదలకు చర్యలు చేపట్టినట్లు ప్రభుత్వం వివరించింది. కార్మికులు, గిగ్ వర్కర్ల సంక్షేమానికి కూడా ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు తెలిపింది. విద్య, వైద్య రంగాల్లో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు విశేష ఫలితాలను ఇచ్చాయని పేర్కొంది. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు, ప్రభుత్వ పాఠశాలల్లో అల్పాహార పథకం, మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ నియామకాలు చేపట్టినట్లు తెలిపింది. ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచడంతో పాటు కొత్త వైద్య కళాశాలలు, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల ఏర్పాటు ద్వారా వైద్య సేవలను విస్తరించినట్లు వెల్లడించింది. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా లక్షలాది మంది పేదలకు ఆర్థిక సాయం అందించినట్లు పేర్కొంది. ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించేందుకు భారీగా నిధులు కేటాయించినట్లు వివరించింది.ప్రపంచస్థాయి తెలంగాణ లక్ష్యంగా ముందడుగుప్రపంచస్థాయి మౌలిక సదుపాయాల కల్పన, పెట్టుబడుల ఆకర్షణ, సాంకేతిక రంగ విస్తరణలో తెలంగాణ వేగంగా ముందుకు సాగుతోందని ప్రభుత్వం వెల్లడించింది. ప్రాంతీయ వలయ రహదారి, మెట్రో రెండో దశ విస్తరణ, మూసీ పునరుజ్జీవనం, విమానాశ్రయాల అభివృద్ధి వంటి భారీ ప్రాజెక్టులు రాష్ట్ర భవిష్యత్ అభివృద్ధికి పునాదులుగా నిలుస్తాయని పేర్కొంది. ఐటీ ఎగుమతులు రూ.3.97 లక్షల కోట్లకు చేరగా, 12 లక్షలకుపైగా ప్రత్యక్ష ఉద్యోగాలు కల్పించినట్లు తెలిపింది. భారీ పెట్టుబడులు, కొత్త పరిశ్రమలు, డేటా సెంటర్లు, కృత్రిమ మేధస్సు రంగాల్లో తెలంగాణ దేశంలోనే అగ్రగామిగా ఎదుగుతోందని వెల్లడించింది. 2034 నాటికి తెలంగాణను ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని స్పష్టం చేసింది.

# ఆలంపూర్ అభివృద్ధికి కేంద్రం ప్రాధాన్యత

మెదటి పేజీ తరువాయి



మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. విలేకరులతో మాట్లాడిన కిషన్ రెడ్డి, జోగులాంబ ఆలయ అభివృద్ధి కోసం కేంద్ర పర్యాటక శాఖ ఇప్పటికే రూ.37 కోట్ల నిధులు మంజూరు చేసిందని తెలిపారు. ఆలయాల సంరక్షణ, అంతర్గత అభివృద్ధి పనులను కేంద్ర సాంస్కృతిక శాఖ, ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆధ్యాత్మిక, చారిత్రక ప్రాధాన్యత కలిగిన ఆలంపూర్‌ను దేశవ్యాప్తంగా ప్రముఖ పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దేందుకు కేంద్రం కట్టుబడి ఉందన్నారు. ఆలంపూర్ అభివృద్ధికి కేంద్రం నిధులు విడుదల చేసినప్పటికీ బస్ స్టాండ్, వంతెనలు, రహదారులు వంటి కొన్ని కీలక మౌలిక వసతుల పనులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. సంబంధిత అధికారులు రాష్ట్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుని ఆ పనులను వేగవంతం చేయాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న అన్ని అభివృద్ధి కార్యక్రమాలను సమగ్రంగా సమీక్షించి, జాప్యం లేకుండా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగాన్ని కోరారు. దేశంలోని వివిధ రాష్ట్రాలతో పాటు విదేశాల నుంచి కూడా జోగులాంబ అమ్మవారి దర్శనానికి భక్తులు వస్తున్న నేపథ్యంలో మరిన్ని సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందని కిషన్ రెడ్డి అన్నారు. భక్తుల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని రహదారులు, పార్కింగ్ సదుపాయాలు, తాగునీటి వసతి, పారిశుధ్యం, ప్రజారవాణా వంటి మౌలిక వసతులను మరింత మెరుగుపరచాలని సూచించారు. ఆలంపూర్‌ను ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా మరింత అభివృద్ధి చేయడంపై కేంద్రం దృష్టి సారించిందన్నారు. తెలంగాణలో రైల్వే మౌలిక వసతుల విస్తరణకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతోందని మంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 42 రైల్వే స్టేషన్లను ఆధునికీకరిస్తున్నామని, 2027 నాటికి ఈ పనులను పూర్తి చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని చెప్పారు. జోగులాంబ రైల్వే స్టేషన్ ఆధునికీకరణ పనులు ఇప్పటికే 95 శాతం పూర్తయ్యాయని, మిగిలిన పనులను కూడా త్వరలో పూర్తి చేసి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. జోగులాంబ అమ్మవారి శక్తిపీఠం ఆధ్యాత్మిక వైభవం ప్రతిబింబించేలా రైల్వే స్టేషన్‌ను ప్రత్యేకంగా తీర్చిదిద్దుతున్నామని కిషన్ రెడ్డి తెలిపారు. ఈ స్టేషన్ అందుబాటులోకి వస్తే భక్తులతో పాటు ఆలంపూర్ పరిసర ప్రాంతాల ప్రజలకు హైదరాబాద్, కర్నూలు తదితర ప్రాంతాలకు రాకపోకలు మరింత సులభతరం అవుతాయని చెప్పారు. తెలంగాణలో రైల్వే నెట్‌వర్క్ విస్తరణలో భాగంగా సింగిల్ లైన్లను డబుల్ లైన్లుగా, డబుల్ లైన్లను ట్రిపుల్ లైన్లుగా, అవసరమైన చోట నాలుగు లైన్లుగా అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ, ఆలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, దక్షిణ మధ్య రైల్వే హైదరాబాద్ డివిజన్ డీఆర్ఎం సంతోష్ కుమార్ వర్మ, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ఎస్పీ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# వెలిగొండలో ప్రవహించిన కృష్ణమ్మ జలాలు

మెదటి పేజీ తరువాయి



ఆశీర్వదించారు.నల్లమల కొండలను ఛేదిస్తూ నిర్మించిన రెండు భారీ సొరంగాల ద్వారా కృష్ణా జలాలు గంటవానిపల్లె ఆక్విడెక్టుకు చేరుకుని అక్కడి నుంచి నల్లమల సాగర్ రిజర్వాయర్‌లోకి ప్రవహించాయి. ఈ అపూర్వ దృశ్యాన్ని సభా ప్రాంగణంలో ఉన్న వేలాది మంది రైతులు, మహిళలు, ప్రజలు ప్రత్యక్షంగా వీక్షించారు. ఎన్నో ఏళ్ల నిరీక్షణ అనంతరం తమ ప్రాంతానికి కృష్ణమ్మ చేరుకోవడంతో వారి ముఖాల్లో ఆనందం వెల్లివిరిసింది. వెలిగొండ ప్రాజెక్టు తొలి దశ పూర్తికావడంతో ఈ ప్రాంత వ్యవసాయ రంగానికి కొత్త ఊపిరి లభించనుంది. ప్రాజెక్టు ద్వారా 1.19 లక్షల ఎకరాలకు సాగునీరు అందనుండగా, సుమారు నాలుగు లక్షల మందికి తాగునీటి సౌకర్యం కలగనుంది. దీంతో కరవు సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించడంతో పాటు వ్యవసాయ ఉత్పత్తి పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ కార్యక్రమంలో మంత్రులు నిమ్మల రామానాయుడు, ఆనం రామనారాయణ రెడ్డి, గొట్టిపాటి రవికుమార్, కందుల దుర్గేష్, డీబీవీ స్వామి, అనగాని సత్యప్రసాద్, పార్థసారథి, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభం రాష్ట్ర జలవనరుల అభివృద్ధిలో కీలక మైలురాయిగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు. దశాబ్దాల నిరీక్షణకు తెరదించుతూ కూటమి ప్రభుత్వం వెలిగొండ ప్రాజెక్టు తొలి దశను ప్రజలకు అంకితం చేయడంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ ప్రాజెక్టును పూర్తి చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి రైతులు కృతజ్ఞతలు తెలిపారు. సాగునీరు, తాగునీటి సమస్యలకు పరిష్కారం లభించడంతో ఈ ప్రాంత అభివృద్ధికి కొత్త దిశ లభించిందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు

# భారత్‌ఇరాన్ స్నేహబంధం మరింత బలోపేతం

మెదటి పేజీ తరువాయి



సహకారాన్ని పెంచే అంశాలపై కూడా దృష్టి సారించారు.సమావేశంలో ప్రాంతీయ పరిస్థితులు, అంతర్జాతీయ పరిణామాలపై కూడా ఇరువురు నాయకులు చర్చించారు. ప్రస్తుతం ప్రాంతంలో నెలకొన్న పరిస్థితులపై అభిప్రాయాలను పంచుకుని, శాంతి, స్థిరత్వం కోసం చేపడుతున్న చర్యలను సమీక్షించారు. పరస్పర సహకారంతో సమస్యలకు శాంతియుత పరిష్కార మార్గాలను అన్వేషించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా శాంతి, భద్రతకు సంబంధించిన అంశాలపై భారత్ తన సానుకూల వైఖరిని కొనసాగిస్తుందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. శాశ్వత శాంతి నెలకొనేందుకు ఉద్దేశించిన ప్రతి ప్రయత్నానికి భారత్ మద్దతు ఇస్తూనే ఉంటుందని పేర్కొన్నారు. వివాదాల పరిష్కారానికి సంభాషణ, దౌత్యపరమైన చర్యలే ఉత్తమ మార్గమని అభిప్రాయపడ్డారు.భారత్‌ఇరాన్ సంబంధాలు చారిత్రక, సాంస్కృతిక, ఆర్థిక రంగాల్లో బలమైన పునాదులపై కొనసాగుతున్నాయని విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఇటీవల కాలంలో ఇరు దేశాలు పరస్పర ప్రయోజనాలకు అనుగుణంగా సహకారాన్ని విస్తరించేందుకు ఆసక్తి చూపుతున్నాయి. ఈ సమావేశం ద్వైపాక్షిక సంబంధాలకు మరింత ఊతమివ్వనుందని భావిస్తున్నారు. బిష్కెక్‌లో జరిగిన ఈ భేటీ ద్వారా భారత్‌ఇరాన్ సంబంధాల్లో కొత్త అధ్యాయానికి నాంది పలికినట్లు రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. వాణిజ్యం, పెట్టుబడులు, ప్రాంతీయ శాంతి, వ్యూహాత్మక సహకారం వంటి అంశాల్లో భవిష్యత్తులో మరింత పురోగతి సాధించే అవకాశాలు ఉన్నాయని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# నేపాల్ వరదల్లో చిన్నారి అద్భుత రక్షణ

- శిథిలాల కింద చిక్కుకున్న ఆరేళ్ల బాలిక
- 60 గంటలపాటు కొనసాగిన సహాయక చర్యలు
- సురక్షితంగా బయటకు తీసిన రెస్క్యూ బృందాలు
- తల్లిదండ్రుల ఆచూకీ ఇంకా గల్లంతు


3

# నేపాల్ వరదల్లో చిన్నారి అద్భుత రక్షణ




ఖాట్మండు, ఆగస్టు 31 (మనప్రజాప్రతినిధి): నేపాల్‌ను వణికించిన భారీ వరదల కారణంగా అనేక ప్రాంతాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఈ ప్రకృతి విపత్తులో ఇళ్లు, భవనాలు కూలిపోవడంతో పలువురు శిథిలాల కింద చిక్కుకుపోయారు. ఈ క్రమంలో ఆరేళ్ల బాలిక ఒకరు శిథిలాల కింద చిక్కుకుపోవడం స్థానికులను కలచివేసింది. వరదల కారణంగా ఇప్పటికే అనేక మంది ప్రాణాలు కోల్పోగా, మరికొందరి ఆచూకీ ఇంకా తెలియరాలేదు. శిథిలాల కింద చిక్కుకున్న బాలికను రక్షించేందుకు సహాయక బృందాలు నిరంతరాయంగా శ్రమించాయి. ప్రతికూల పరిస్థితులు, శిథిలాల భారంతో ఆపరేషన్ క్లిష్టంగా మారినప్పటికీ బృందాలు వెనక్కి తగ్గలేదు. రాత్రింబవళ్లు కొనసాగిన ప్రయత్నాల ఫలితంగా బాలిక ఉన్న ప్రాంతాన్ని గుర్తించగలిగాయి.దాదాపు 55 నుంచి 60 గంటలపాటు సాగిన కఠినమైన సహాయక చర్యల అనంతరం రెస్క్యూ సిబ్బంది బాలికను సురక్షితంగా బయటకు తీశారు. బాలికను బయటకు తీసిన క్షణంలో అక్కడ ఉన్నవారు ఆనందం వ్యక్తం చేశారు. వైద్య బృందాలు వెంటనే ఆమెకు ప్రాథమిక చికిత్స అందించి ఆసుపత్రికి తరలించాయి. బాలిక ఆరోగ్య పరిస్థితిపై వైద్యులు ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు. ఎక్కువసేపు శిథిలాల కింద ఉన్నప్పటికీ ఆమె ప్రాణాలతో బయటపడడం అద్భుతమని సహాయక సిబ్బంది పేర్కొన్నారు. ఈ ఘటన ప్రస్తుతం నేపాల్ అంతటా చర్చనీయాంశంగా మారింది.అయితే బాలిక తల్లిదండ్రుల గురించి ఇప్పటివరకు ఎలాంటి సమాచారం అందలేదని అధికారులు తెలిపారు. వరదల సమయంలో వారు ఎక్కడ ఉన్నారనే విషయంపై అన్వేషణ కొనసాగుతోంది. గల్లంతైన వారి కోసం సహాయక బృందాలు ఇంకా గాలింపు చర్యలు చేపడుతున్నాయి. నేపాల్‌లో సంభవించిన ఈ వరదలు భారీ ప్రాణ, ఆస్తి నష్టాన్ని మిగిల్చాయి. అనేక కుటుంబాలు తమ ఆత్మీయులను కోల్పోగా, వేలాది మంది నిరాశ్రయులయ్యారు. సహాయక చర్యలు ఇంకా కొనసాగుతుండగా, బాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చాయి. ఆరేళ్ల బాలిక సురక్షితంగా బయటపడటం ఈ విషాద సమయంలో ఆశాకిరణంగా నిలిచింది.

# వెల్దుర్తి-మెదక్ రోడ్డు సాధన కోసం ఎమ్మెల్యే సునీతమ్మ పోరుబాట





మనప్రజాప్రతినిధి నర్సాపూర్ ఆగస్టు 31 :వెల్దుర్తి నుండి మెదక్ వరకు రోడ్డు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా పాదయాత్ర విజయవంతమైంది.ఈ పాదయాత్రకు ముఖ్య అతిథిగా నర్సాపూర్ ఎమ్మెల్యే, సునీతా లక్ష్మారెడ్డి మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డిలి హాజరై కార్యకర్తలతో కలిసి నడిచారు. వెల్దుర్తి అంబేద్కర్ చౌరస్తా నుండి ఉప్పులింగాపూర్ రామాయపల్లి శెట్ పల్లి మీదుగా మెదక్ కలెక్టరేట్ వరకు సాగిన ఈ పాదయాత్రలో వందలాదిగా బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సునీతా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... అధ్వాన్నంగా మారిన వెల్దుర్తి-మెదక్ రోడ్డు వల్ల 40 గ్రామలా ప్రజలు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వర్షం పడితే రోడ్డు ఎక్కడుంది గుంత ఎక్కడుంది అని తెలియక వాహనదారులు బోల్తా పడుతున్నారని ఆస్పత్రికి వెళ్లే రోగులు కూడా వెళ్లడానికి ఇబ్బంది పడుతున్నారని ఆటోలు కార్లు కూడా వెళ్లలేని దుస్థితిలో రోడ్డు అధ్వాన్నంగా మారిందని అన్నారు. అయినా కాంగ్రెస్ ప్రభుత్వానికి చీమకుట్టినట్లైనా లేదని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే రోడ్డు నిర్మాణం చేయాలని అన్నారు.లేని తరుణంలో పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వంచ భూపాల్ రెడ్డి సర్పంచులు రంగి కృష్ణ ముదిరాజ్ నరసింహారెడ్డి రంగారెడ్డి బారూరు పావని మహేందర్ పడిగ శేఖర్ చందనా శ్రీనివాస్ వెల్దుర్తి ఉపసర్పంచ్ కమ్మరి శ్రావణ్ కుమార్ మాజీ జెడ్పిటిసి రమేష్ గౌడ్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కృష్ణ గౌడ్ మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి శివంపేట మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ మాజీ సర్పంచ్ అశోక్ రెడ్డి మాజీ సర్పంచ్ పాల్వంచ శేఖర్ సీనియర్ నాయకులు ప్రతాప్ రెడ్డి గ్యాస్ శ్రీనివాస్ రెడ్డి వెన్నవరం శ్రీనివాస్ రెడ్డి జగ్గా అశోక్ గౌడ్ తోట నర్సింలు శాకారం శ్రీనివాస్ గౌడ్ చల్ల మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా భద్రత పోలీస్ ప్రథమ కర్తవ్యం ఎస్పీ




మనప్రజాప్రతినిధి//సూర్యాపేట డివిజన్:సూర్యాపేట డివిజన్ డీఎస్పీ కార్యాలయాన్ని వార్షిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్.క్షుణ్ణంగా రికార్డుల పరిశీలన.పరిమిత సమయంలోనే కేసుల దర్యాప్తు పూర్తి చేసి, ఛార్జ్ షీట్ దాఖలు చేయాలని ఆదేశం.కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటినఎస్పీ. పోలీసు కార్యాలయాల వార్షిక తనికిల్లో భాగంగా సూర్యాపేట జిల్లా డీఎస్పీ కార్యాలయాన్ని జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ వార్షిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయ ప్రాంగణంలో సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. అనంతరం డీఎస్పీ కార్యాలయంలో నిర్వహిస్తున్న వివిధ రకాల రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. డీఎస్పీ దర్యాప్తు అధికారిగా వ్యవహరించే ఎట్రాసిటీ కేసులు, తీవ్రమైన చీటింగ్ కేసులు, అలాగే పోక్సో కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. చట్ట ప్రకారం నిర్దేశించిన పరిమిత సమయంలోనే ఈ కేసులకు సంబంధించిన విచారణను పూర్తి చేసి, కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేయాలన్నారు. జిల్లాలోని పోలీస్ స్టేషన్ల పనితీరుతో పాటు, సిబ్బంది పని తీరుపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని స్పష్టం చేశారు. ప్రజా భద్రతే పోలీసుల ప్రథమ కర్తవ్యం:పోలీసులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అం దించాలని ఎస్పీ పేర్కొన్నారు. ప్రజా భద్రతకు పోలీసులు ప్రథమ ప్రాధాన్యత తో పని చేస్తున్నాము. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం నిరంతర తనిఖీలు, విజిబుల్ పోలీసింగ్, కార్డన్ సెర్చ్‌లు నిర్వహించడం మరియు రోడ్డు భద్రతా ప్రమాణాలను పెంపొందించడం నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ తనిఖీ కార్యక్రమంలో ఎస్పీతో పాటు సూర్యాపేట డీఎస్పీ ప్రసన్న కుమార్, సిఐలు రాజశేఖర్, వెంకటయ్య, డివిజన్ పరిధి వివిధ పోలీస్ స్టేషన్ల ఎస్సైలు యాదవేందర్ రెడ్డి, మహేష్, అనిల్ రెడ్డి, స్టోర్ ఆర్ఎస్సై అశోక్, డిసిఆర్బి సిబంది అంజన్ రెడ్డి, శేఖర్ రెడ్డి, సీసీ సందీప్, టెక్నికల్ కానిస్టేబుల్ మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# విముక్త జాతుల అభ్యున్నతికి ప్రాధాన్యమివ్వాలి




మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక సూర్యాపేట జిల్లా:సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ గ్రామ స్థాయిలో సమస్యలను గుర్తించి నివేదికలు సిద్ధం చేయండి అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు సమాజంలో అత్యంత వెనుకబడిన విముక్త జాతుల సమగ్ర అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన విముక్త జాతుల దినోత్సవ సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చారిత్రక కారణాల వల్ల తీవ్ర అణచివేతకు గురైన ఈ వర్గాలకు సామాజిక భద్రతతో పాటు ఆర్థిక పరిపుష్టి కల్పించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.బ్రిటిష్ పాలనా కాలంలో ప్రవేశపెట్టిన 'క్రిమినల్ ట్రైబ్స్ యాక్ట్' వల్ల కొన్ని వీర కమ్యూనిటీలు తీవ్ర అన్యాయానికి గురయ్యాయని కలెక్టర్ పేర్కొన్నారు. పుట్టుకతోనే నేరస్తులుగా ముద్ర వేసి సమాజానికి దూరం చేసిన ఆనాటి దురాచారాలు వారి అభివృద్ధికి పెద్ద ఆటంకంగా మారాయన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం ఆ చట్టం రద్దయినప్పటికీ, నేటికీ ఆ వర్గాలు అనేక రకాలుగా వెనుకబడి ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా స్థాయిలో వారికి తగిన గుర్తింపు కార్డులు, రేషన్ కార్డులు, గృహ వసతి కల్పించడం ద్వారా వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపాల్సిన అవసరం ఉందన్నారు.క్షేత్రస్థాయి నుంచి కార్యాచరణ విముక్త జాతుల ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి గ్రామీణ స్థాయి నుంచి సమగ్ర సమాచారాన్ని సేకరించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారులు (ఎంపీడీఓలు), డీఎల్‌పీఓలు, పంచాయతీ కార్యదర్శులను భాగస్వామ్యం చేసి గ్రామాల్లో లోపాలు, అవసరాలను గుర్తించాలన్నారు. ప్రస్తుతం నిర్దిష్ట గణాంకాలు లేనందున, ప్రాథమిక సర్వే ద్వారా అర్హులను గుర్తించి ప్రాధాన్యతా క్రమంలో ప్రభుత్వ పథకాలను శాచురేషన్ పద్ధతిలో వర్తింపజేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్లు పథకం కింద అర్హులైన వారికి విడతల వారీగా లబ్ధి చేకూర్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు.మండల ప్రత్యేక అధికారుల పర్యవేక్షణ జిల్లా స్థాయి అధికారులు తమకు కేటాయించిన మండలాల్లో పర్యటించినప్పుడు కేవలం విముక్త జాతులకే పరిమితం కాకుండా, వెనుకబడిన అన్ని వర్గాల అవసరాలను గుర్తించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. విద్యా, వైద్య రంగాల్లో ఎటువంటి లోటుపాట్లు లేకుండా నాణ్యమైన సేవలను అందించేందుకు ప్రాధాన్యమివ్వాలని సూచించారు. ఏవైనా క్లిష్టమైన సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలన్నారు.ప్రజాప్రతినిధుల సామాజిక బాధ్యత ప్రశంసనీయం సూర్యాపేట జిల్లా ఎల్లప్పుడూ చైతన్యవంతమైనదని, ఇక్కడి ప్రజాప్రతినిధులు సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చి సేవలు అందించడం అభినందనీయమని కలెక్టర్ ప్రశంసించారు. ప్రభుత్వ కార్యక్రమాలలో వారి భాగస్వామ్యం జిల్లా ప్రగతికి ఎంతగానో దోహదపడు తుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. హరిసింగ్, జడ్పీ సీఈఓ శిరీష, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి విశాల్, మాజీ శాసనసభ్యులు దోసపాటి గోపాల్, కౌన్సిలర్ ఊరా రామ్మూర్తి, టీఎన్జీవో జిల్లా కార్యదర్శి దున్న శ్యామ్, యాదవ సంఘం నాయకులు కోడి లింగయ్య, పూసల సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, బహుజన మహాసభ సంఘం నుండి వీరబోయిన వెంకట్ యాదవ్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర బాధ్యులు చిన్న శ్రీరాములు, వివిధ శాఖల జిల్లా అధికారులు, వివిధ సామాజిక వర్గాల ప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజాసేవే పరమావధిగా సమగ్ర అభివృద్ధే మా లక్ష్యం



మనప్రజాప్రతినిధి// ఖమ్మం జిల్లా:తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అభివృద్ధిలో ఆదర్శంగా ఖమ్మం జిల్లాస్థానిక కాటన్ మార్కెట్ నుండి ప్రకాశ్ నగర్ మీదుగా దంసలాపురం రోడ్డు వరకు బీటీ రోడ్, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి ఖమ్మం సమగ్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. సోమవారం మంత్రి, స్థానిక ప్రకాశ్ నగర్ లో కాటన్ మార్కెట్ నుండి ప్రకాశ్ నగర్ మీదుగా ఎస్ వి ఎం స్కూల్, దంసలాపురం రోడ్డు వరకు రూ. 12 కోట్లతో నిర్మించే బీటీ రోడ్డు, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు పనులకు శంఖుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ, తనకు ప్రజాశ్రేయస్సే ముఖ్యమని, తాను ఎప్పుడూ పదవులను ఆశించలేదని, కేవలం ప్రజల ఆకాంక్షలు, ఒత్తిడి మేరకే రాజకీయాల్లో కొనసాగుతున్నానని తెలిపారు. స్వార్థ రాజకీయాలకు అతీతంగా ప్రజలకు సేవ చేయడమే తన జీవిత లక్ష్యమని పేర్కొన్నారు. ఖమ్మం ప్రజలు తనపై ఉంచిన నమ్మకానికి, ఇచ్చిన ఆదరణకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని, అభివృద్ధి రూపంలో ఆ రుణం తీర్చుకుంటానని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. వ్యవసాయ శాఖ మంత్రిగా రాష్ట్రంలోని లక్షలాది మంది రైతులు, రైతు కూలీల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నానని తెలిపారు. ఖమ్మం నియోజకవర్గానికి అవసరమైన విద్యా, వైద్య, రహదారుల నిర్మాణంతో పాటు మౌళిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. నియోజకవర్గ ప్రజలు కోరిన, తన దృష్టికి వచ్చిన ప్రతీ సమస్యను పరిష్కరిస్తానని మంత్రి తెలిపారు. రాజకీయ వర్గాలు, కులమతాలకు అతీతంగా ప్రజాస్వామ్య విలువలను గౌరవిస్తూ అందరి సహకారంతో ఖమ్మం రూపురేఖలు మారుస్తామని మంత్రి అన్నారు. ఖమ్మం పట్టణాన్ని అన్ని రంగాల్లో రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలపడమే తమ ఏకైక కోరిక అని, నియోజకవర్గంలో రవాణా, తాగునీరు, శాంతిభద్రతల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు. హైదరాబాద్ తర్వాత ఆ స్థాయిలో వేగంగా అభివృద్ధి చెందుతున్న పట్టణం ఖమ్మమేనని తెలిపారు. పట్టణంలోని అన్ని వర్గాల ప్రజలు ఆర్థికంగా, వ్యక్తిగతంగా అభివృద్ధి చెందేలా మౌళిక వసతులు కల్పిస్తామన్నారు. ప్రజలందరూ అంగీకరిస్తే 100 సంవత్సరాల భవిష్యత్తు అవసరాలకు సరిపడేలా రోడ్ల వెడల్పు, అభివృద్ధి బాధ్యతను తాను తీసుకుంటానని మంత్రి అన్నారు.ఖమ్మం పట్టణంలో మంచినీటి సమస్య లేకుండా చేసేందుకు ముఖ్యమంత్రి రూ. 250 కోట్లు మంజూరు చేశారన్నారు. పట్టణంలో ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మించి, 24 గంటల పాటు మంచినీరు అందించేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. పట్టణంలో దౌర్జన్యాలు, కబ్జాలు, అక్రమ కేసులకు తావులేకుండా శాంతిభద్రతలను కాపాడాలన్నారు. తప్పు చేసిన వారికి కఠిన శిక్ష పడాలని, అయితే ఎలాంటి తప్పు చేయని అమాయకులు, పేద ప్రజలు ఇబ్బంది పడకుండా అధికారులు న్యాయబద్ధంగా వ్యవహరించాలని సూచించారు. రోడ్లు, డ్రైనేజీలు, ప్రభుత్వ భవనాలు వంటి అభివృద్ధి పనులను ప్రభుత్వం చేపడుతుందని, వాటిని సక్రమంగా నిర్వహించి సంరక్షించుకోవాల్సిన బాధ్యత ఖమ్మం ప్రజలపైనే ఉందని మంత్రి అన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ కమీషనర్ సునీల్ దత్, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరావు, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

# జోన్ కమిషనర్ రాధిక గుప్త ఐఏఎస్ గారిని కలిసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్:ఉప్పల్ నియోజకవర్గంలోని వివిధ అభివృద్ధి పనుల కోసం అవసరమైన నిధులను మంజూరు చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు జోన్ కమిషనర్ రాధిక గుప్త (ఐఏఎస్ ) గారిని కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న రోడ్లు,పారిశుద్ధ్యం, వీధి దీపాలు తదితర మౌలిక వసతుల అభివృద్ధి పనులకు తగిన నిధులు కేటాయించి, పనులను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే కోరారు.ఉప్పల్ నియోజకవర్గ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటూ, అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేయడానికి కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చేర్యాల మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా తాటికొండ




మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం.చేర్యాల మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా ఎన్నికైనందుకు చాలా సంతోషంగా ఉన్నదని తాటికొండ సదానందం తెలిపారు.ఈ సందర్భంగా సదానందం మాట్లాడుతూ నాకి అవకాశం ఇచ్చిన జనగామ మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. అలాగే చేర్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మంజ మల్లేశం కి కూడా ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు.నాకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించి,పార్టీ కోసం శక్తివంచన లేకుండా పనిచేస్తానని తెలిపారు.

# కొమురవెల్లి మండల కాంగ్రెస్ కమిటీ నియామకం

## మహాదేవుని శ్రీనివాస్‌కు మరోసారి మండల అధ్యక్ష బాధ్యతలు



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,కొమురవెల్లి, జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం.కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీని సిద్దిపేట జిల్లా డీసీసీ అధ్యక్షురాలు తూముకుంట ఆంక్ష రెడ్డి,ప్రకటించారు.ఈ మేరకు అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు.కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా మహాదేవుని శ్రీనివాస్ ని మరోసారి నియమించారు. ఆయనతో పాటు ఇద్దరు ఉపాధ్యక్షులు, నలుగురు ప్రధాన కార్యదర్శులు, ఆరుగురు. కార్యదర్శులు,ఏడుగురు ఎగ్జిక్యూటివ్ సభ్యులతో కలిపి మొత్తం ఇరవై ఒక మందితో మండల కమిటీని ఏర్పాటు చేశారు.మండల కమిటీ వివరాలు,అధ్యక్షుని గా మహాదేవుని శ్రీనివాస్,ఉపాధ్యక్షులుగా లింగంపల్లి శ్రీనివాస్,యెల కనుకవ్వ,ప్రధాన కార్యదర్శులుగా స్వాములపల్లి రమేష్, బ్రహ్మోండ్లపల్లి చంద్రమ్,ఎరుపుల కృష్ణ,బుడిగె బిక్షపతి, కార్యదర్శులుగా సార్ల లింగం,బొంగు అంజిరెడ్డి,మంత్రి శ్రీనివాస్,కంకణాల దుర్గయ్య,వంగ ప్రసాద్ రెడ్డి,మాట్ల మురళి,ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా మల్లం శేఖర్,ఎంటే శ్రీనివాస్, వంగాలి చంద్రశీ,చెట్టిపల్లి విజేందర్ రెడ్డి,జనగామ అంజనేయులు,తురాయి సంగీత,ఎం.డి. రేష్మ, తుక్కోజి లత.ఈ సందర్భంగా మహాదేవుని శ్రీనివాస్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి మరోసారి కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా అవకాశం కల్పించిన జనగామ నియోజకవర్గ ఇన్‌చార్జి శ్రీ కొమ్మూరి ప్రతాపరెడ్డికి,భువనగిరి ఎంపీ.చామల కిరణ్ కుమార్ రెడ్డికి ,సిద్దిపేట జిల్లా డీసీసీ అధ్యక్షురాలు తూముకుంట అంక్ష రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పార్టీ బలోపేతానికి మరింత కష్టపడి పనిచేస్తానని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ,అభివృద్ధి పథకాలను ప్రతి గ్రామంలోని అర్హులైన ప్రజలకు చేరేలా కృషి చేస్తానని,ప్రజా సమస్యలను పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని మహాదేవుని శ్రీనివాస్ పేర్కొన్నారు.మండలంలోని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తూ, కార్యకర్తలను సమన్వయం చేసుకుని పార్టీ కార్యక్రమాలను విజయవంతంగా ముందుకు తీసుకెళ్తామని ఆయన తెలిపారు.పార్టీ తనకు అప్పగించిన బాధ్యతను నిబద్ధతతో నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీకి,ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటానని మహాదేవుని శ్రీనివాస్ స్పష్టం చేశారు.

# 1000 రోజుల కాంగ్రెస్ విఫల పాలనపై బీఆర్ఎస్ నిరసన కార్యక్రమాల సమన్వయ సమావేశం



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్:డా.ఏఎస్ రావు నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గౌరవ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారి అధ్యక్షతన బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టనున్న నిరసన కార్యక్రమాల సమన్వయ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన 1000 రోజుల విఫల పాలనను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, ప్రజా సమస్యలు, ప్రభుత్వ హామీల అమలు తీరుపై బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న నిరసన కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించారు.రాబోయే రోజుల్లో నిర్వహించనున్న నిరసన కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని, ప్రజలను పెద్ద సంఖ్యలో భాగస్వామ్యం చేయాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సూచించారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ కార్పొరేటర్ లు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం




మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం.ప్రజా పాలన,ప్రజా ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారంలో విఫలం చెందిందని,భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు (జూవీ )సిద్దిపేట జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట్ మావో అన్నారు.ఈ సందర్భంగా స్థానికంగా ఉన్నటువంటి ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన చేర్యాల మండల ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కమిషనర్ మరియు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి కి పలు సమస్యలు,డిమాండ్లతో,కూడిన వినతి పత్రాన్ని అందించారు.అనంతరం వారు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా అనేక సమస్యలు కొట్టుమిట్టాడుతున్నాయని ముఖ్యంగా పేదలకు ఉచిత విద్యా,వైద్యం,అందించడంలో పూర్తిగా విఫలం చెందిందని అర్హులైన వారిని గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడంలో నిర్లక్ష్యంగా ఉందని, కాంగ్రెస్ పార్టీ నాయకులు పక్షపాత ధోరణి అవలంబిస్తూ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నారని తెలిపారు.పేద మధ్యతరగతి కుటుంబాలకు విద్యా, వైద్యం అందని ద్రాక్ష గానే మిగిలిపోయిందని తెలిపారు.చేయూత పెన్షన్ మంజూరులో నిర్లక్ష్యంగా ఉందని ఎన్నికలలో ప్రకటించిన ఆరు గ్యారెంటీలు అమలు కావడం లేదని అన్నారు.గ్రామాల్లో క్షేత్రస్థాయి పరిశీలనలో అనేక సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,ఈ వినతి పత్రం ఇచ్చిన వారిలో సిపిఎం చేర్యాల మండల కార్యదర్శి బండకింది అరుణ్,పట్టణ కార్యదర్శి రాళ్లబండి నాగరాజు,నాయకులు పోలోజు శ్రీహరి,ఎర్రబోసు అశోక్,తుప్పతీ రాజు, నంగి మైస్సయ్య,యాడారం బ్రహ్మయ్య,కత్తుల నర్సింహారెడ్డి,గుండ్ర రవీందర్,తదితరులు పాల్గొన్నారు.

# హజ్రత్ షేక్ షహౌబూద్దీన్ షరీఫ్ ఉత్సవాలకు హాజరైన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ డా,, ఏ.చంద్రశేఖర్



జహీరాబాద్ రిపోర్ట్ ఆగష్టు 31(మన ప్రజాప్రతినిధి) :సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండల్ శేఖాపూర్ గ్రామంలో ఆగస్టు 30వ తేదీ హజ్రత్ సేక్ షహోబుద్దిన్ షహిద్ 676వ ఉరుష్-- ఎ--షరీఫ్ జాతర కార్యక్రమానికి విచ్చేసిన జహీరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ మంత్రి డాక్టర్ ఏ చంద్రశేఖర్. మొగుడంపల్లి మండల్ మాజీ అధ్యక్షులు మొహమ్మద్ మక్సుద్. మండల పార్టీ అధ్యక్షులు ఉగ్గిలి రాములు. పవన్ రాథోడ్. పట్టణ అధ్యక్షులు నరేష్ గౌడ్. దర్గా కమిటీ అధ్యక్షులు స్థానిక సర్పంచ్ మహమ్మద్ శంషాద్దీన్. కౌన్సిలర్లు మహేష్ కుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు భక్తులు భారీ సంఖ్యలు పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ డాక్టర్ ఎ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఉరుష్--ఎ--షరీఫ్ వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల మధ్య సోదర భావం ఐక్యత శాంతి సామరస్యాన్ని పెంపొందిస్తాయని ఇంత పెద్ద ఎత్తున జాతర నిర్వహిస్తున్న శేఖాపూర్ నిర్వాహకులకు ప్రజలందరికీ ఉరుష్--ఎ--షరీఫ్ శుభాకాంక్షలు తెలిపారు శెఖాపూర్ గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని అన్నారు గ్రామ అభివృద్ధి కోసం అధిక నిధులు మంజూరు చేస్తామని తెలిపారు దర్గల్లో చాదర్ సమర్పించి ప్రజలందరూ ఆయుష్ ఆరోగ్యతొ సుఖశాంతులతో ఉండాలని ఆయన అ భగవంతుని కోరుకోవడం జరిగింది

# మహిళా కమిషన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం




మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం. తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ ఆధ్వర్యంలో గౌరవ చైర్ పర్సన్ శ్రీమతి గద్వాల్ విజయలక్ష్మి సూచనలతో,రాష్ట్ర వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. తాజాగా సిద్దిపేట జిల్లా,చేర్యాల కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంలో బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కమిషన్ కారదర్శి శ్రీమతి పద్మజ రమణ,ముఖ్య అతిధిగా హాజరై జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో గుడ్ టచ్,బ్యాడ్ టచ్,బాల్య వివాహ చట్టం,పొక్సో యాక్ట్, మెన్స్ట్రువల్ హైజీన్,పౌష్టికాహారం, సైబర్ క్రైమ్,హ్యూమన్ ట్రాఫికింగ్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు.ఈ అవగాహన కార్యక్రమం మండల విద్యాశాఖధికారి బి. నరేందర్,అధ్యక్షతన కమిషన్ ఎస్ఓలు, శ్రీమతి భారతి,శ్రీమతి సుల్తానా,సునీత,కమిషన్ కౌన్సిలర్ కవిత,సిద్ధిపేట జిల్లా డిడబ్ల్యూఓ శ్రీమతి శారద,మున్సిపల్ చైర్మన్ ముస్త్యాల అరుణ,మూడవ వార్డ్ కౌన్సెలర్ కొమ్ము రాజేశ్వరి,జిల్లా జెండర్ &ఈక్వయిటీ.సి ఓ.ఆర్డినేటర్ శ్రీమతి డి.నర్మద,కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ క్రిష్ణవేణి,సిడిపిఓ. రమాదేవి,మెడికల్ ఆఫీసర్ హరిత రెడ్డి,చేర్యాల ఎస్సై అపూర్వ రెడ్డి,సైబర్ క్రైమ్ ఎస్సై దివ్యా,షి టీమ్స్ స్వప్న,డిసిపిఓ రాము,సోషల్ వర్కర్ అనిత,ఉమెన్ హబ్ శ్వేత,నాగరాజు,పోషణ్ అభియాన్ కోఆర్డినేటర్ ప్రసాద్,కనకరాజు,లెక్చరర్స్,టీచర్స్ మరియు కేజీబీవీ &మోడల్ స్కూల్ విద్యార్థినులు,పాల్గొన్నారు

# మూడు నెలల్లో విఓ, అంగన్‌వాడీ భవనాల పనులు పూర్తి చేయాలి

**-గుడిసెల్లో నివసించే నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు**

**-అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందాలి**

**-వైద్య సమస్యలపై వెంటనే సమాచారం ఇవ్వాలి**

**-అక్కరాజుపల్లిలో విఓ, అంగన్‌వాడీ భవనాలకు శంకుస్థాపన**

**-ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి**



మనప్రజాప్రతినిధి దినపత్రిక,తరిగొప్పుల,జనగామ నియోజకవర్గం: జనగామ నియోజకవర్గం. తరిగొప్పుల మండలంలోని అక్కరాజుపల్లి గ్రామంలో మహిళా సంఘ భవనం,అంగన్‌వాడీ కేంద్రం నిర్మాణ పనులకు సోమవారం జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి,ముఖ్య అతిథిగా హాజరై శంకు స్థాపన చేశారు. గ్రామస్తులు,ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి,మాట్లాడుతూ,అక్కరాజుపల్లి గ్రామంలో సుమారు ఇరవై రెండు లక్షల అంచనా వ్యయం తో మహిళా సంఘ భవనం,అంగన్‌వాడీ కేంద్రం నిర్మిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఉపాధి హామీ పథకం అనుసంధానంతో మెటీరియల్ కాంపోనెంట్‌ను కలిపి ఈ భవనాల నిర్మాణం చేపడుతున్నామని చెప్పారు.నిర్మాణ పనులను వేగవంతంగా చేపట్టి మూడు నెలల్లోగా పూర్తి చేయా లని సర్పంచ్,ప్రజాప్రతినిధులను ఆదేశించారు.పనులు త్వరగా పూర్త యితే నిధుల విడతలు కూడా త్వరగా విడుదలవుతాయని తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల రెండో విడత మంజూరు ప్రక్రియ కొనసాగుతోందని ఎమ్మెల్యే,పేర్కొన్నారు. నియోజకవర్గానికి రెండు వేల ఇళ్లు మంజూరైతే, అందులో ఐదు వందల ఇళ్లను పూర్తిగా గుడిసెల్లో నివసిస్తున్న నిరుపేదల కు కేటాయించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.2014కు ముందు ఇందిరమ్మ ఇళ్లు మంజూరై పిల్లర్లు,బేస్‌మెంట్ లేదా స్లాబ్ స్థాయిలో అసంపూర్తిగా నిలిచిపోయిన ఇళ్లను కూడా గుర్తించాలని సూచించారు. అర్హత ఉన్న పాత అసంపూర్తి ఇళ్లకు ప్రస్తుత పథకం ద్వారా ఒక లక్ష నుంచి మూడు లక్షల వరకు ఆర్థిక సాయం అం దించే అవకాశం ఉందన్నారు.గ్రామంలోని పాత అసంపూర్తి ఇళ్ల వివరాలతో జాబితాను సిద్ధం చేసి కలెక్టర్‌కు సమర్పించాలని సర్పంచ్,స్థానిక నాయకులకు సూచిం చారు.ఆ జాబితా కాపీని తనకు అందజేస్తే తదుపరి చర్యల కోసం పరి శీలిస్తానని తెలిపారు.అలాగే ఒంటరి మహిళలు, వితంతువులు,గీత కార్మికులు,నేత కార్మికులు,బీడీ కార్మికులకు సంబంధించిన పింఛన్ దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందేలా చూడాలని ఎమ్మెల్యే,సూచించారు.అర్హత ఉన్న ఏ ఒక్క పేదవారికి సంక్షేమ పథకాలు అందలేదనే పరిస్థితి రాకుండా సర్పంచ్‌లు,ప్రజా ప్రతినిధులు క్షేత్రస్థాయిలో బాధ్యతగా పనిచేయాలని కోరారు.గ్రామస్తుల ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇస్తున్నామని పల్లా రాజేశ్వర్‌రెడ్డి, తెలిపారు. నియోజకవర్గంలో ఎవరికైనా వైద్యం లేదా ఆస్పత్రికి సంబంధించిన సమస్యలు ఉంటే వెంటనే సర్పంచ్, స్థానిక ప్రజాప్రతిని ధుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. అవసరమైన వారికి ఉచిత వైద్య సేవలు, మేజర్ సర్జరీలు ఉచితంగా అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.వైద్య సహాయం అవసరమైన వారు సమస్యను తమ దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి,కోరారు.



# సెప్టెంబర్ 15లోపు ఉద్యమకారుల ప్రక్రియ ప్రారంభించాలి



మనప్రజాప్రతినిధి//తిరుమలగిరి:తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ చైర్‌పర్సన్ కోతి మాధవి డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీని స్వాగతిస్తున్నామని, గతంలో స్వరాష్ట్ర ఉద్యమ సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన శ్రీకృష్ణ కమిటీ తరహాలో కేకే కమిటీతో కాలయాపన చేయొద్దని ఆమె అన్నారు. సెప్టెంబర్ 15లోపు ప్రతి ఉద్యమకారుడికి 250 గజాల స్థలం, రూ.25 వేల గౌరవ వేతనం అందించేందుకు సంబంధించిన ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన జర్నలిస్టులను కూడా ఉద్యమకారుల జాబితాలో చేర్చాలని కోరారు. కేసులతో సంబంధం లేకుండా ప్రతి ఉద్యమ కళాకారుడికి న్యాయం చేయాలని అన్నారు. ప్రతి ఉద్యమకారుడికి న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని, ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.సమావేశంలో టీయూ జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. రాజేంద్ర ప్రసాద్, ప్రధాన కార్యదర్శి ఏలూరుబాబు,ఉపాధ్యక్షులు ఎండి రహమాన్ అలీ,సహాయ కార్యదర్శులు విష్ణు, ఎం.డి. ఖాసీం, బి. వెంకన్న, ఎస్ కే చాంద్ పాషా సరస్వతి , శంకర్ రెడ్డి, పల్లె ప్రవీణ్, ఎర్రబెల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# దసరా నాటికి దేవాదుల సాగునీరు అందించేందుకు కృషి..!

**-సెప్టెంబర్ చివరి నాటికి మోటార్ల ఏర్పాటు పూర్తి చేస్తాం**
**-ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో రాజకీయాలకు తావులేదు**
**-ఇందిరమ్మ ఇళ్ల కోసం లంచం అడిగితే వెంటనే సమాచారం ఇవ్వండి**
**-ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా**
**-బొంతగట్టు నాగారంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి**



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,తరిగొప్పుల జనగామ నియోజకవర్గం: జనగామ నియోజకవర్గం. తరిగొప్పుల మండలంలోని బొంతగట్టు నాగారం గ్రామంలో వీఓ భవనం,అంగన్‌వాడీ భవనం నిర్మాణానికి చేపట్టనున్న అభివృద్ధి పనులకు జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి,పాల్గొని శంకుస్థాపన చేశారు.అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి,మాట్లాడారు.ఇరవై రెండు లక్షల అంచనా వ్యయంతో వీఓ భవనం,అంగన్‌వాడీ భవనం నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి .గ్రామాభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనకు తన వంతు కృషి చేస్తాను.స్థానిక సర్పంచ్ మల్లన్న, పాలకవర్గం పట్టుదలతో అభివృద్ధి పను లను ముందుకు తీసుకెళ్లడం అభినందనీ యమన్నారు.గ్రామానికి అవసరమైన రోడ్ల నిర్మాణంతో పాటు ఇతర అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.గ్రామాభివృద్ధిలో ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు.ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో రాజకీయాలకు తావులేకుండా అర్హత, పేదరికం ఆధారంగానే లబ్ధిదారులను ఎంపిక చేయాలని స్పష్టం చేశారు.అర్హులైన ప్రతి పేద కుటుంబానికి న్యాయం జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కోసం ఎవరూ ఒక్క రూపాయి కూడా లంచం ఇవ్వవద్దని గ్రామస్తులకు సూచించారు.ఎవరైనా లంచం అడిగితే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని కోరారు.ప్రస్తుతం వర్షాకాలం కొనసాగుతున్నప్పటికీ చెరువుల్లోకి ఆశించిన స్థాయిలో నీరు చేరలేదని ఎమ్మెల్యే తెలిపారు.రాబోయే రోజుల్లో వర్షాలు కురవకపోతే వరి పంటకు ఇబ్బందులు ఎదురయ్యే పరిస్థితి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.దేవాదుల ప్రాజెక్టు పనులపై సంబంధిత ఎస్‌ఈ, కాంట్రాక్టర్లతో ఇప్పటికే మాట్లాడినట్లు ఎమ్మెల్యే తెలిపారు.దేవాదుల ప్రాజెక్టుకు సంబంధించిన పైప్‌లైన్ పనులు దాదాపు పూర్తయ్యాయి.మిగిలిన పనులను వేగంగా పూర్తి చేస్తున్నామని చెప్పారు.సెప్టెంబర్ చివరి వారం నాటికి మోటార్ల ఏర్పాటు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఎమ్మెల్యే వెల్లడించారు.మోటార్ల నిర్వహణకు అవసరమైన విద్యుత్ సబ్‌స్టేషన్ పనులను కూడా వేగవంతం చేస్తున్నామని తెలిపారు.అన్నీ అనుకున్న విధంగా జరిగితే అక్టోబర్ 15 నుంచి 20 తేదీల మధ్య,దసరా పండుగ నాటికి సాగునీరు అందించేందుకు కృషి చేస్తు న్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.సాగునీరు అందుబాటులోకి వస్తే ప్రస్తుత పంటకు చివరి రెండు మూడు తడులతో పాటు రాబోయే యాసంగి పంటకు కూడా ఎంతో ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు వచ్చినా అందుబాటులో ఉంటూ తన శక్తివంచన లేకుండా సేవలందిస్తున్నాను.పేద ప్రజలకు ఉచిత వైద్య సహాయం అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నాం.ప్రభుత్వం నుంచి గ్రామాలకు రావాల్సిన అభివృద్ధి పనులు,నిధుల కోసం నిరంతరం పోరాడుతున్నామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ప్రజల సంక్షేమం,గ్రామాల అభివృద్ధి తప్ప తనకు ఎలాంటి స్వార్థ ప్రయోజనాలు లేవని స్పష్టం చేశారు.బొంతగట్టు నాగారం గ్రామానికి రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు తీసుకువచ్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.గ్రామ ప్రజలందరూ ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి,ఆకాంక్షించారు.

## జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారికి మరియు నేరేడుచర్ల మండల అభివృద్ధి అధికారి ఎంపీడీవో కు వినతి



నేరేడుచర్ల //మనప్రజా ప్రతినిధి దినపత్రిక ):చిన్నారుల ఆరోగ్యానికి హానికరమైన నాసిరకం ఆహార పదార్థాల విక్రయాలపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేయడం జరిగింది నేరేడుచర్ల పట్టణం మరియు పరిసర ప్రాంతాలలో చిన్న పిల్లలు ఎక్కువగా వినియోగించే బిస్కెట్లు, చాక్లెట్లు, కుర్కురేలు మరియు ఇతర ప్యాకెట్ ఆహార పదార్థాలు కొన్ని దుకాణాలలో నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా విక్రయించబడుతున్నాయనే అనుమానాలు ప్రజలలో ఉన్నాయి. గడువు ముగిసినవి, నాసిరకం పదార్థాలు లేదా ఆరోగ్యానికి హానికరమైన వస్తువులు విక్రయించబడితే చిన్నారుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది.అందువల్ల సంబంధిత దుకాణాలపై తనిఖీలు నిర్వహించి, గడువు ముగిసిన లేదా నాణ్యతా ప్రమాణాలు లేని ఆహార పదార్థాల విక్రయాన్ని అరికట్టి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు

# ప్రజా సమస్యలను పరిష్కరించాలి సిపిఎం డిమాండ్




మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్:రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని స్థానికంగా మండలంలో ఉన్న స్థానిక సమస్యలను పరిష్కరించాలని సిపిఎం మండల కార్యదర్శి అమ్ముల బాల్ నర్సయ్య డిమాండ్ చేశారు. స్థానికంగా మండలంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ధర్నా నిర్వహించి ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి బాల నర్సయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో విద్య వైద్యం ఉపాధి అవకాశాలు ఉద్యోగాలు ఇండ్లు,ఇండ్ల స్థలాలు,ఇందిరమ్మ ఇండ్లను, పెన్షన్లు,మహిళలకు ఇస్తానన్న 2500 రూపాయలు,రేషన్ కార్డులు,తదితర సమస్యలు పరిష్కరిస్తానే మండలంలోని వివిధ గ్రామాలకు లింకు చేస్తూ ఉన్న రోడ్లు గుంతల వలన ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ఉందన్నారు.మట్టి రోడ్లను బీటీ రోడ్లు వేస్తూ బాగు చేయాలని డిమాండ్ చేశారు.మండల కేంద్రంలో గ్రామాలలో ఉన్న చెరువు కట్టల కింద గొలుసు జాగా కబ్జాలకు గురి అవుతున్నాయన్నారు.వెంటనే ఆ స్థలాలను సర్వే చేయించి గొలుసు జాగా వివిధ రైతులకు ఉపయోగపడే విధంగా బాటగా చేయాలని కోరారు.గతంలో చెరువు నీటితో పంటలకు ఉపయోగపడేదని అట్టి గొలుసుకట్టు కాలువలు మొత్తం కబ్జాల గురై కాలువ లేకుండా పోయాయని వెంటనే కాల్వలను ఉపాధి హామీ కూలీలతో కాల్వల పునర్నిర్మానం చేయాలన్నారు .గ్రామాలలో గ్రామకంఠం స్థలాలు ప్రభుత్వ భూములు ఉన్న అట్టి భూములను కబ్జాల గురి అవుతున్నా గాని పట్టించుకునే నాథుడు లేడని అన్నారు. వెంటనే స్థానిక అధికారులు అట్టి భూములలో సూచిక బోర్డులను ఏర్పాటు చేసి గ్రామపంచాయతీ ప్రభుత్వం స్వాధీనం చేసుకొని ప్రభుత్వ అవసరాలకు వినియోగించాలని కోరారు.వెలికట్ట, అంకిరెడ్డిపల్లి, బందారం,దర్గా,దుద్దెడ, విశ్వనాథ్ పల్లి రవీంద్ర నగర్, గ్రామాలకు సాగునీటి కోసం చెరువులు నింపడానికి కాలువలు నిర్మించి చెరువులు నింపి రైతులకు సాగుకు అందివ్వాలని కోరారు. లేనిపక్షంలో ప్రజలను రైతాంగని కలుపుకొని ఉద్యమాలకు దిగవలసి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు నాయకులు మూడోజు కనకాచారి,తాటోజు రవీంద్ర చారి,గజబింకర్ బాలకిషన్, కొమరవెల్లి కనకయ్య,గడ్డమీది ఐలయ్య,తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ కలెక్టర్ అశోక్ రిసెప్షన్ వేడుకలో పాల్గొన్న రాష్ట్ర నాయకులు స్కైలాబ్ నాయక్





మన ప్రజా ప్రతినిధి దినపత్రిక మిర్యాలగూడ ఆగస్టు 31:దామరచర్ల మండలం దుబ్బతండాకు చెందిన డిప్యూటీ కలెక్టర్ అశోక్ గణేష్ పాడ్ గ్రామానికి చెందిన కొర్ర అజయ్ రిసెప్షన్ వేడుకకు పాల్గున్నారాష్ట్ర కాంగ్రెస్ నాయకులు స్కైలాబ్ నాయక్ దామరచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొర్ర నాగు నాయక్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారువారితోపాటు రవి తేజ నాయక్ బందావత్ తండా సర్పంచ్ నాగు నాయక్ పార్తు నాయక్ తండా సర్పంచ్ కిరణ్ నాయక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జేత్యా సుక్య నాయక్ సోమల నాయక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు

# కీచక ఉపాధ్యాయునిపై సస్పెన్షన్ వేటు..

**- గురువే గుండెల్లో... గుబులు పుట్టించాడు?**
**-విద్యార్థినుల ఆరోపణలపై వెలుగులోకి వచ్చిన వ్యవహారం**
**-తెలుగు ఉపాధ్యాయుడు ఎం. నర్సింలుపై ఉన్నతాధికారుల చర్యలు**




మన ప్రజ ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట ,ఆగస్టు31:విద్యాబుద్ధులు నేర్పాల్సిన గురువుపైనే విద్యార్థినులు ఆరోపణలు చేయడం కలకలం రేపింది. పాపన్నపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న తెలుగు ఉపాధ్యాయుడు ఎం. నర్సింలు విద్యార్థినుల పట్ల అనుచితంగా వ్యవహరిస్తున్నాడన్న ఆరోపణలు ఇటీవల నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో వెలుగులోకి వచ్చిన విషయం తెలిసిందే. దీంతో ఉన్నతాధికారులు స్పందించి సంబంధిత ఉపాధ్యాయుడిపై చర్యలు చేపట్టి సస్పెన్షన్ వేటు వేసారు.చర్చనీయాంశంగా మారిన ఉపాధ్యాయుడి సస్పెన్షన్ వేటు ఈ వ్యవహారంపై ఉన్నతాధికారుల విచారణ, తెలుగు ఉపాధ్యాయుడు నర్సింలును సస్పెండ్ చేసారు. దీంతో పాఠశాల వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. విద్యార్థులకు విద్యతో పాటు విలువలు, సంస్కారం నేర్పాల్సిన బాధ్యత ఉన్న ఉపాధ్యాయుడిపై ఇలాంటి ఆరోపణలు రావడం పట్ల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.నిజానిజాలు తేల్చాల్సిందే..విద్యార్థినులు చేసిన ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని తల్లిదండ్రులు, స్థానికులు కోరుతున్నారు. విద్యార్థినుల భద్రతకు ఎలాంటి ముప్పు లేకుండా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.గురువు అంటే మార్గనిర్దేశకుడు.. అలాంటి గురువుపైనే ఆరోపణలు రావడం విద్యా వ్యవస్థకు ఆందోళనకర పరిణామంగా మారింది. అధికారులు చేపట్టిన విచారణలో అసలు వాస్తవాలు వెలుగులోకి రావాల్సి ఉంది.

# బీఆర్ఎస్‌లో చేరిన 3వ వార్డు ఖలీల్ అనుచరులు






మన ప్రజా ప్రతినిధి దినపత్రిక మిర్యాలగూడ ఆగస్టు 31: మిర్యాలగూడ పట్టణంలోని 3వ వార్డుకు చెందిన ఖలీల్ అనుచరులు మద్దతుదారులతో కలిసి ఈరోజు మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే శ్రీ నల్లమోతు భాస్కర్ రావు ఆధ్వర్యంలో భారత రాష్ట్ర సమితి బీఆర్ఎస్ పార్టీలో చేరారుఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి అన్నబీమోజు నాగార్జున చారి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎండి ఇలియాస్ ఖాన్ ఖలీల్‌తో పాటు ఆయన అనుచరులకు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు బీఆర్ఎస్ పార్టీ సిద్ధాంతాలు ప్రజా సంక్షేమం కోసం పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాల పట్ల ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు ఖలీల్ తెలిపారురానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలని నల్లమోతు భాస్కర్ రావు సూచించారు 3వ వార్డులో బీఆర్ఎస్ పార్టీకి మరింత ప్రజాదరణ తీసుకురావడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని నూతనంగా పార్టీలో చేరిన నాయకులు కార్యకర్తలు తెలిపారుఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఖలీల్ అనుచరులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# సర్కార్ బాయ్ మూవీలో తాగుబోతు క్యారెక్టర్



మెదక్ జిల్లా//మనప్రజాప్రతినిది:సర్కార్ బాయ్ మూవీలో తాగుబోతు క్యారెక్టర్ చేస్తున్న గడ్డం మైపాల్ జంగారాయి ఒక వ్యవసాయ రైతు కూలీ కొడుకు గడ్డం మైపాల్ పదో తరగతి నుండి సినిమాల మీద మక్కువ పెంచుకోని సినిమా మీద దృష్టి పెట్టి ఆ సినిమానే లైఫ్ అనుకోని సినిమా కోసమే ప్రయత్నాలు చేస్తూ చాలా రోజుల నుంచి ఇబ్బందులు ఎన్నో ఎదుర్కొని ఈ మధ్య కొన్ని చిన్న చిన్న సినిమాల్లో కొబ్బరిమట్ట లింగ నాన్న నేను నా బాయ్ ఫ్రెండ్ మెన్షన్ హౌస్ మల్లేష్ కళింగ టు ఏడు తరాల యుద్ధం రాజమాత దేవి మూవీ కొత్తగా వస్తున్న మూవీ గౌరీ అండ్ ఇప్పుడు సర్కారు బాయ్ మూవీ చేస్తున్నారు ఇందులో సర్కార్ బాయ్ తాగుబోతు క్యారెక్టర్ జంగారై గడ్డం మైపాల్ చేస్తున్నాడు మూవీలో 1885 సంవత్సరం లో అప్పటి సాంప్రదాయాల్లో ఏ విధంగా ఉండే ఇలా ఉండే అనేదాన్ని సారాంశంగా తీసుకొని సర్కారు బాయికాడ నీళ్లకు ఇబ్బంది ఏ విధంగా ఉండే అనే సారాంశాన్ని తీసుకొని డైరెక్టర్ గారికి వచ్చిన ఆలోచన ప్రకారం అప్పుడు అంటరానితనం



ఎక్కువగా ఉండేది కాబట్టి ఆ రోజుల్లో మూవీ చేస్తే ఎలా ఉంటుందని ఆలోచన చేస్తే ఈ మూవీని ఎంచుకోవడం జరిగింది దీనిలో డైరెక్టర్ లారా కో డైరెక్టర్ లక్ష్మణ్ ప్రొడ్యూసర్ పర్పుల్ రాంరెడ్డి ఎక్స్యూటివ్ ప్రొడ్యూసర్ మోహన్ బైరాగే కెమెరామెన్ అమర్ ప్రొడక్షన్ మేనేజర్ మధు అండ్ అలాగే ఆర్టిస్టులు హీరో శ్రీరామ్ నిమ్మల పొడి అండ్ హీరోయిన్ వర్షిక బాహుబలి ప్రభాకర్ నాగ మహేష్ చలాకి చంటి పాలమూరు దేవరాజు అజయ్ గడ్డం మైపాల్ జ్యోతి సప్న ఇంకా పెద్దవాళ్లు తదితరులు పాల్గొన్నారు

# మెదక్ జిల్లాలో సెప్టెంబర్ 1 నుంచి పోలీస్ యాక్ట్ అమలు




మన ప్రజ ప్రతినిధి తెలుగు దీన పత్రిక మెదక్ జిల్లా చేగుంట ఆగస్ట్ 31:మెదక్ జిల్లా శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా సెప్టెంబర్ 1 నుండి 30వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా 30, 30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాస రావు,తెలిపారు.ఈ సమయంలో పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేకుండా ఏవిధమైన ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్స్, సభలు, సమావేశాలు నిర్వహించడం నిషేధమని జిల్లా ఎస్పీ తెలిపారు.అలాగే ప్రజల/ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించే చట్టవ్యతిరేక చర్యలు, అశాంతి సృష్టించే ప్రయత్నాలు ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. శాంతి భద్రతల నిర్వహణలో ఎవరైనా విఘాతం కలిగిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఈ విషయంలో పోలీసులు చేపడుతున్న చర్యలకు సహకరించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు

# నల్లగొండ మంత్రి ఇంటిపై బీజేపీ నాయకులు దాడి



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక మిర్యాలగూడ ఆగస్టు 31:నల్లగొండ కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంప్ ఆఫీస్ శ్రీ నగర్ కాలనీ వద్ద మంత్రి కోమటి రెడ్డి భారీ కటౌట్ ను బిజెపినాయకులు తగలబెట్టారని ఆరోపణఒకమహిళతోపాటు బిజెపి జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి 25 వ వార్డు కార్పొరేటర్ రాఖీ అనుచరులు ఉన్నట్టు ఆరోపిస్తున్న కాంగ్రెస్ నాయకులు మంత్రి ఇంటి పై కోడిగుడ్లు టమాటాలతో దాడి

# మహిళలకు ప్రాధాన్యత ఇస్తున్న పార్టీ భారతీయ జనతా పార్టీ

## కరినగర్ జిల్లా బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షులు నిర్మలాదేవి



మన ప్రజాప్రతినిధి/ మనకొండూరు తేదీ 31 ఆగస్టు:ఇల్లంతకుంట భారతీయ జనతా మహిళా మోర్చా మండల అధ్యక్షులు మారవేణి దివ్య ఆధ్వర్యంలో మండల కార్యవర్గ సమావేశం లో కరినగర్ జిల్లా భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా అధ్యక్షురాలు నిర్మల దేవి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ మహిళలకు అన్ని రంగాలతో ప్రాధాన్యత ఇస్తుందన్నారు.కేంద్ర ప్రభుత్వం మహిళలను అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్లడానికి అనేక పథకాలను ప్రవేశపెట్టిందని వాటిని గురించి మహిళలకు తెలియజేయాల్సిన అవసరం మన మీదే ఉందంటూ గుర్తు చేశారు. బిజెపి ప్రభుత్వం మహిళల కోసం ప్రత్యేకంగా ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్ బిల్లును కాంగ్రెస్ ప్రభుత్వం ఏ విధంగా ఆటంకం కలిగించిందో ప్రజలకు వివరించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి పినికాశి అనిల్ , మండల ప్రధాన కార్యదర్శి కరికె నవీన్ కుమార్, మాజీ మండల అధ్యక్షులు దేశెట్టి శ్రీనివాస్, నాగసముద్రల సంతోష్, కొలనూరు ముత్తక్క, పయ్యావుల బాలయ్య, తుమ్మనపల్లి కమలాకర్ రావు,బెజ్జంకి అశ్రుత, గజ్జల ఎల్లవ్వ, అల్వాల భారతి, వాడే రేణుక, బర్ల బాబాయ్,గజ్జల రాజమల్లు, కూనవేని పరుశురాములు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక సూర్యాపేట జిల్లా: ప్రజావాణి పోర్టల్లో ఎప్పటికప్పుడు ఆన్లైన్ నమోదు.. ప్రజావాణి కి జిల్లా స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలిం ప్రజావాణి దరఖాస్తులు 70జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్....ప్రజల సమస్యల పరిష్కారమే వేదికగా సాగుతున్న ప్రజావాణి కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రతి సోమవారం జరుగు ప్రజావాణి కి జిల్లా స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని, ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా మరియు మండల స్థాయి ప్రజావాణి దరఖాస్తులను తప్పనిసరిగా ఆన్లైన్ పోర్టల్లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. పాత ప్రజావాణి పోర్టల్లో ఇంకా పరిష్కారం కాకుండా ఉన్న దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కొత్తగా అందుతున్న దరఖాస్తులను ఎప్పటికప్పుడు పోర్టల్లో నమోదు చేయాలని సూచించారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రజావాణిలో పెండింగ్లో ఉన్న దరఖాస్తులను తక్షణమే పరిష్కరించేలా సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని తెలిపారు. ప్రతి అధికారి తమ లాగిన్ లో ఉన్న పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని లేనియెడల వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రజలు పెట్టుకున్న అర్జీలను పెండింగ్లో ఉంచకుండా, నిర్ణీత గడువులోగా వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మండల స్థాయిలో ప్రారంభమైన ప్రజావాణి కి అన్ని శాఖల మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరయ్యేలా జిల్లా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. మండల స్థాయి సమస్యలు స్థానికంగానే పరిష్కారమైతే ప్రజలకు ఇబ్బందులు తప్పుతాయని ఆయన పేర్కొన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో భూ సమస్యలకి సంబందించి 36 దరఖాస్తులు, డి పి ఓ 7, మున్సిపాలిటీ 5 , డిఎంహెచ్వో 3, మిగిలిన 19 దరఖాస్తులు వివిధ శాఖలకి చెందినవని, మొత్తం 70 దరఖాస్తులు వచ్చాయాని వాటిని పరిష్కరించేందుకు శాఖల వారీగా పంపించటం జరిగిందని కలెక్టర్ ఈ సందర్బంగా అన్నారు.ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ బి. హరి సింగ్, జిల్లా పరిషత్ సీఈఓ శిరీష, సిపిఓ కిషన్, డిఏఓ శ్రీధర్ రెడ్డి, డిఎంహెచ్వో వెంకటరమణ, డిపిఓ యాదగిరి, డిడబ్ల్యూఓ నరసింహారావు జిల్లా అధికారులు, తదితరులు హాజరైనారు

# పాల ఉత్పత్తిదారులకు శుభవార్త ప్రకటించిన సీఎం

చెన్నై, ఆగస్టు 31 (మనప్రజాప్రతినిధి): తమిళనాడు ముఖ్యమంత్రి ఎస్. జోసెఫ్ విజయ్ సోమవారం రాష్ట్ర శాసనసభలో రూల్-110 కింద పలు కీలక అభివృద్ధి కార్యక్రమాలను ప్రకటించారు. ముఖ్యంగా పాల ఉత్పత్తిదారుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని పాల సేకరణ ధరను లీటరుకు రూ.44కు పెంచుతున్నట్లు వెల్లడించారు. ఈ నిర్ణయం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది పాల రైతులకు నేరుగా ప్రయోజనం చేకూరనుందని ప్రభుత్వం భావిస్తోంది. పెరుగుతున్న ఉత్పత్తి వ్యయాలను దృష్టిలో ఉంచుకుని రైతుల ఆదాయాన్ని పెంచే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో పెరుగుతున్న పారిశ్రామిక అవసరాలు, విద్యుత్ డిమాండ్ను దృష్టిలో ఉంచుకుని శక్తి శాఖ ఆధ్వర్యంలో కొత్త విద్యుత్ మౌలిక వసతుల ఏర్పాటు చేపట్టనున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. విద్యుత్ సరఫరా వ్యవస్థను మరింత బలోపేతం చేయడంతో పాటు పారిశ్రామిక రంగానికి నిరంతరాయ విద్యుత్ అందించేందుకు అవసరమైన ప్రాజెక్టులను అమలు చేయనున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర అభివృద్ధికి విద్యుత్ రంగం కీలకమని, దీర్ఘకాలిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పారు.తమిళనాడును ఎలక్ట్రానిక్స్ మరియు అధునాతన సాంకేతిక పరిశ్రమల కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో కాంచీపురం జిల్లాలో సెమీకండక్టర్ మరియు ఎలక్ట్రానిక్స్ తయారీ పార్కును ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఈ ప్రాజెక్టు ద్వారా భారీ పెట్టుబడులు ఆకర్షించబడటంతో పాటు వేలాది ఉద్యోగ అవకాశాలు సృష్టించబడతాయని ప్రభుత్వం అంచనా వేస్తోంది. దేశీయ, అంతర్జాతీయ సంస్థలను ఆకర్షించే విధంగా ఆధునిక పారిశ్రామిక వాతావరణాన్ని కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ఆర్థిక సేవల రంగాన్ని బలోపేతం చేసే దిశగా కోయంబత్తూరులో డిజిటల్ ఫైనాన్స్ సెంటర్ను ఏర్పాటు చేయనున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. ఫిన్టెక్, డిజిటల్ బ్యాంకింగ్, ఆర్థిక సాంకేతిక సేవలకు కేంద్రంగా ఈ సంస్థ అభివృద్ధి చెందుతుందని తెలిపారు. యువతకు నూతన ఉద్యోగ అవకాశాలు కల్పించడమే కాకుండా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపునివ్వడంలో ఈ కేంద్రం కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు.తిరుచిరాపల్లి ప్రాంతంలో మల్టీమోడల్ కార్గో రవాణా కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు సీఎం జోసెఫ్ విజయ్ ప్రకటించారు. రోడ్డు, రైలు మరియు ఇతర రవాణా వ్యవస్థలను అనుసంధానించే ఈ హబ్ ద్వారా సరుకు రవాణా మరింత వేగవంతం అవుతుందని తెలిపారు. రాష్ట్రంలోని

# పదవీ విరమణ అభినందన సన్మాన మహోత్సవంలో పాల్గొన్న జిల్లా విద్యాధికారి రాజు



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మెదక్ జిల్లా చేగుంట ఆగస్ట్ 31:చేగుంట మండల పరిదిలోని చందాయిపేట్ పీఎం శ్రీ ప్రభుత్వ పాఠశాలలో సేవలందించిన వెంకట్ యూగి శ్రీ కిషన్ హెచ్ఎం పదవీ విరమణ సందర్భంగా సోమవారం పాఠశాల అదేవిధంగా ఆవరణలో ఘనంగా పదవీ విరమణ అభినందన సన్మాన మహోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాధికారి రాజు ముఖ్య అతిథిగా హాజరై పదవీ విరమణ పొందిన వెంకట్ యోగి శ్రీ కిషన్ ని ఘనంగా సన్మానించి,శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి మాట్లాడుతూ..విద్యార్థులకు విద్యాబుద్ధులు అందిస్తూ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులు అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు.తమ ఉద్యోగ జీవితంలో అంకితభావంతో సేవలందించిన ఇరువురు ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు.పదవీ విరమణ అనంతరం ఇరువురు సంపూర్ణ ఆరోగ్యంతో, సుఖసంతోషాలతో కుటుంబ సభ్యులతో ఆనందంగా జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, కుటుంబ సభ్యులు, సన్నిహితులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొని పదవీ విరమణ పొందిన వారికి శుభాకాంక్షలు తెలిపారు.

# మిలాద్-ఉన్-నబి సందర్భంగా ఉచిత వైద్య శిబిరం

## -485 మందికి వైద్య సేవలు.. ఉచిత మందులు పంపిణీ



మన ప్రజ ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట ఆగస్ట్ 31,:మేడ్చల్, అత్వెల్లి: మిలాద్-ఉన్-నబీ పర్వదినాన్ని పురస్కరించుకుని అత్వెల్లి గ్రామంలో ఆదివారం భారీ ఉచిత ఆరోగ్య, దంత, కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. అల్-హష్మీ హెల్త్ సెంటర్, తంజీమ్ గులామానే గౌసే ఆజం సంయుక్త ఆధ్వర్యంలో, హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్ సహకారంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు.శిబిరంలో మొత్తం 485 మంది వైద్య సేవలు పొందారు. వీరిలో సాధారణ వైద్యం కోసం 257 మంది, కంటి వైద్యం కోసం 134 మంది, దంత వైద్యం కోసం 94 మంది హాజరయ్యారు. అవసరమైన 22 మందికి ఉచితంగా ల్యాబ్ పరీక్షలు నిర్వహించి రిపోర్టులు అందజేశారు. మెరుగైన చికిత్స అవసరమైన 10 మందిని శస్త్రచికిత్స కోసం ఎంపిక చేశారు.అల్-హష్మీ హెల్త్ సెంటర్ వ్యవస్థాపకులు, అధ్యక్షుడు డాక్టర్ ఎం.డి. బషీరుద్దీన్ ప్రధాన నిర్వాహకులుగా వ్యవహరించారు. డాక్టర్ హసీబ్, డాక్టర్ ఫర్హాన్, డాక్టర్ జువేరియా ఫిర్దౌస్, డాక్టర్ ఉజ్మా అఫ్రీన్, డాక్టర్ ఇఫ్రా సమ్రీన్, డాక్టర్ అబ్దుల్ ముఖీత్ తదితర వైద్యులు పాల్గొని రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి సలహాలు, మందులు అందించారు.మిలాద్-ఉన్-నబీ స్ఫూర్తితో మానవ సేవే లక్ష్యంగా ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు డాక్టర్ బషీరుద్దీన్ తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను ఉచితంగా అందించిన నిర్వాహకులను అత్వెల్లి, శామీర్ పేట్,దబిల్ పూర్, కలాకల్, మనోరాబాద్, దండుపల్లి,గ్రామస్తులు అభినందించారు.

